నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

24న "తెలంగాణ సాహితీ" కవి సమ్మేళనం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచ కవితా దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 24 ఆదివారం సాయంత్రం 3 గంట లకు తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించబడునని ఆ సంస్థ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా మైనోద్దీన్, కొప్పోలు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, వక్త లుగా తెలుగు అధ్యాపకులు సుభాషిణి, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు జగపతిరావు హాజరుకానున్నారని వారు పేర్కొన్నారు. కవి సమ్మేళన నిర్వహణ పరిమళ్, ఆహ్వానము బి.కాళిదాసు, సమన్వయం మహమ్మద్ ఖాజా మైనుద్దీన్, ప్రమోద్ కుమార్ చేయనున్నారని వారు తెలిపారు. కావున పాలమూరు కవులు, కవయిత్రులు, కవితా హృదయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులందరికీ చిరు సత్కారము చేయనున్నట్లు వారు తెలిపారు.

సత్యనారాయణ స్వామి వ్రతంలో ప్రభాకర్ రెడ్డి హాజరు

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు నివాసంలో వారి ఆహ్వానం మేరకు సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరైన చైర్మెన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా భగవంతుడి ఆశీస్సులు అందాలని కోరారు. కార్యక్రమంలో ముస్తాఫా, శ్రీను నాయక్,శేఖర్, రిపోర్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు



పార్లమెంటు ఎన్నికల్లో వంశన్న గెలుపు ఖాయం



నవతెలంగాణ - జడ్చర్ల

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వంశన్న గెలుపు ఖాయం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ మన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వంశన్న కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్నారు.జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారితో మాట్లాడి 160 పైచిలుకు కోట్ల బడ్జెట్ రావడానికి వంశన్న కృషి చేశారన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబ్‌నగర్ అభ్యర్థి వంశన్నను గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మన మహబూబ్‌నగర్ జిల్లాకు నిధులు తీసుకొచ్చి మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కృషి చేస్తారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మన అభ్యర్థి వంశన్నను భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ గారికి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష రూపాయలు పట్టివేత

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని నాయన పల్లి గ్రామంలో శివారులో వాహనాల తనిఖీలో పోలీసులు నిర్వహించారు మహ్మదాబాద్ మండలానికి చెందిన గంజి శ్రీనివాసులు తో లక్ష రూపాయలు సీజ్ చేశారు. ఎన్నికల కూడా అమల్లో ఉన్నందున ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై కే వెంకటేష్ తెలిపారు.

నల్ల చట్టాలకు వత్తాసు పలికి రైతులను మోసం చేసింది బీఆర్ఎస్సే

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు అని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్ తీవ్రంగా ఒక ప్రకటనలో మండిపడ్డారు. పార్లమెంటు లో రైతు నల్ల చట్టాలకు అనుకూలంగా మద్దతు నిచ్చి, రైతు పంటలు కొనండి అని కాళ్ళావేళ్ళా పడ్డా నాడు కనికరించలేదు, రైతు పండించిన పంట నీటిలో కొట్టుకుపోయి రోదిస్తున్న పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ని నిందిస్తే ఊరుకోం అని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెట్టారన్నారు. అదే రేవంత్ రెడ్డి నాయకత్వంలో నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు అని, రైతులను ఆదుకొనే విధంగా ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువులు పంపిణీ, రైతు బంధు పథకం ద్వారా రైతులకు వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగింది అని, గతంలో రైతులను పక్కన పెట్టి ఆగర్భ శ్రీమంతులకు రైతు బంధు పేరుతో డబ్బులు దోచి పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. రైతులను బేడీలు వేసి జైలుకు తరలింపు చేసినప్పుడు బిఆర్ఎస్ నాయకులు కళ్ళు మూసుకుని ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. గతంలో నిరుద్యోగ యువకులను మోసం చేస్తే , ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇచ్చాం అని , నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే బిఆర్ఎస్ నాయకులకు కడుపుమంట ఎందుకు అని ఆయన ప్రశ్నించారు.పార్టీలకు అతీతంగా మీరు మహబూబ్ నగర్ అభివృద్ధి కావాలంటే మీరు వేసే ఒక్కో ఓటు అటు రేవంత్ రెడ్డి గారికి బలాన్ని ఇస్తుంది, ఇక్కడ అభివృద్ధి ఫలాలు అందరికీ అందిస్తుంది అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పత్రికా విలేఖరులు కూడా ప్రజలను చైతన్య పర్చండి, మహబూబ్ నగర్ జిల్లా కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఇప్పుడు మనకు దొరికిన గొప్ప అవకాశం మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు వంశీచంద్ రెడ్డి గారిని, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి గారి విజయం లో భాగం కావాలని ప్రజలను కోరారు

లోక్ సభ అభ్యర్థుల విషయంలో ప్రధాన పార్టీలు పునరాలోచించాలి...

- బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం .శ్రీనివాస్ సాగర్..



నవ తెలంగాణ మహబూబ్ నగర్

త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ అభ్యర్థులుగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి వర్గానికి కేటాయించడం పట్ల బీసీ సమాజ్ అన్ని కుల సంఘాలను, ప్రజాసంఘాలతో కలిపి ఐక్యతతో ముందుకెళ్లి ఈ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో రుచి చూపిస్తామని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు.. గురువారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాను విస్మరించి అన్ని పార్టీలు రెడ్డి అగ్రవర్ణాలకు కేటాయించారని బీసీ సమాజ్ తప్పుపడుతూ ఎందుకు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని బీసీల అభివృద్ధి, రాజ్యాధికారం కావాలంటే మన ఓట్లు మనమే వేసుకొని మన బీసీలను చట్టసభలకు పంపితే అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు.అన్యాయంకి గురైన వారు న్యాయం కావాలంటే ఏకతాటి పైకి వచ్చి మన బీసీల గురించి వేరే వాళ్ళు ఆలోచించే పరిస్థితి లేదు కనుక మన ఓట్లు మనమే వేసుకొని అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులను ప్రకటించక ముందు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీ సమాజ్ బీసీలకే సీట్లు కేటాయించాలని పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు.. బీసీ సమాజ్ ప్రధాన ఉద్దేశం ఏ పార్టీ నుంచి అయినా బీసీ అభ్యర్థులు ఉంటే వారికి మద్దతు పలకడమే కనుక అన్ని ప్రధాన పార్టీలు 62 శాతం బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకే కేటాయించడం పై పునరా లోచించు కోవాలని బీసీ సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు.రెడ్డి లాబీయింగ్‌తో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని రెడ్డిలకి కేటాయిం చడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్ర మంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు చికినే మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆక్రందన

- ఎండిన పంట పొలాలు.
- కృష్ణ మండలంలో 1200 ఎకరాల సాగు
- ఎండిన పంటల పై వదులుకొని ఆశలు
- పశువులను మేపుతున్న రైతులు
- రెండు నదులు పారుతున్న ఆపుకోలేకపోతున్న..

మండలంలో కృష్ణ, బీమా రెండు నదులు పారుతున్న నదిలో నీళ్లు లేక ఎత్తిపోతల పథకాలకు సాగునీరు అందక వరి చేనులు నిలువున ఎండిపోయినయి, మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణ భీమా నది ఒడ్డున ఉన్న చిన్ననీటి ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద రైతులు వేసిన వరి పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయాయి. బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయేసరికి రైతులు చేసేదేమీలేక పంటపై ఆశలు వదులుకొని పశువులను మేపుతున్నారు.



నవ తెలంగాణ- క్రిష్ణ

క్రిష్ణ మండలంలో తంగడిగి, హిందూపూర్, గుడెబల్లూర్, ముడుమాల గ్రామాలలో నది ఒడ్డున ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నదిలో నీరు లేక మొత్తం మూతపడ్డాయి, దీంతో దాని కింద ఉన్న సుకర్ లింగంపల్లి, అయినాపూర్, కుసుమూర్తి, గురుజాల, మురాహరిదొడ్డి ప్రాంత రైతుల వేసిన పంటలకు నీరు లేక వేలా ఎకరాల్లో పంటలు ఎండిపోయి పశువులకు మేతగా మారింది, కనీసం కృష్ణ, భీమా నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జ్ కం బ్యారేజ్ నుంచి ఒక తడి నీరు విడుదల చేస్తే కొంత మేరకు పంటలను కాపాడే అవకాశం ఉంటుండేదని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, అధికారులకు వందల సార్లు విన్నపించిన ఫలితం లేకపోలేదని రైతుల ఆవేదన చెందారు. ఇక్కడ రెండు నదులు పారుతున్న కనీసం నీళ్లను ఆపుకోలేకపోతున్నామని దీనిపై ఏ ప్రజా ప్రతినిధి పట్టించుకునే పాపాన పోలేదని ఈ ప్రాంతా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసిన పంటలు వరి, సజ్జలు, ఆమెాద, వేరుశనగ ఈ యాసంగిలో రైతులకు నష్టా లను మిగిల్చిందని, కష్టపడి సాగు చేసినా కాలం కలిసి రాలేదని, అందుకొరకు పశువులను వదిలేసి మేపుతున్నా మన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వాలు అదరించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘాల నాయకులు కోరారు.

చేసేది ఏమీ లేక పశువులకు విడిచాం



పది ఎకరాల్లో వరి పంటను సాగు చేసి ఎరువులు పెట్టి కలుపులు తీసి పిచికాలను చేసి ఇంకొక్క తడి నీళ్ళు అయితే పంట చేతికొచ్చేది కానీ నదుల లేరు లేక పంటకి అందక పొట్ట దశలోనే చేను మొత్తం బీటలుభారి ఎండి పోయింది. చేసేదేమీ లేక పశువులు వదిలేశాం.

రామకృష్ణ. కుసుమూర్తి .రైతు

1200 ఎకరాల వరి పంటలు..

సాగుచేసిన రైతులు కళ్ల ముందే వేసిన పంట పొలాలు ఎండిపోయాయి.పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది.పొలంలో పశువులను విడిచిపెట్టి మేపు తున్నారు. వరి, సజ్జ,వేరు శనగ, ఆముదా, వంటి పంట ఈ యాసంగిలో రైతులకు నష్టాలను మిగిల్చింది. కష్టపడి సాగు చేసినా కాలం కలిసి రాలేదు. ఫలితంగా కాపులేని చేనులో పశువులను వదలాల్సిన దుస్థితి నెలకొన్నది. వరి పంటలో గిట్టుబాటు లేకపోవడంతో కనీసం సజ్జ, ఆముదలు కలిసి వస్తాయని గంపెడాశ పెట్టుకున్నారు. అయితే ఆశించిన మేర ఫలితం దక్కకపోవడంతో వారంతా ఆయా పంట పొలాల్లో పశువులను విడిచిపెట్టి మేపుకుంటున్నారు. ఎకరా భూమిలో మినప సాగుకు విత్తనాలు, పురుగు మందుల పిచికారీ తదితరాలకు సుమారు 20 వేల రూపాయల వరకు వెచ్చించినట్టు చెపుతున్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాని దుస్తుతి ఏర్పడిందని రైతులు అంటున్నారు. ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి



మండలంలో ఆయా ప్రాంతం లో వేసిన వరి పంటలను పట్టదశలో వచ్చి నీరు అందక పంటలు నిండి పోవడంతో రైతులు ఎకరా నికి 15 వేల రూపాయలు ఆర్థికంగా నష్టపోయాం. పంట నష్టపోయిన రైతులను ప్రభు త్వం గుర్తించి పంట నష్టపరిహారాన్ని అందించే విధ ంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరు కుంటున్నా.

విజయప్ప గౌడ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు

ఎకరానికి 15 వేల ఖర్చు పెట్టాం



వరి పంటను10 ఎకరాల సాగుచేసిన నాట్లు పెట్టి ఎరు వులు వేసి మందులు పిచికారి చేసి కలుపు తీసే వరకు ఉం టాం. మొత్తం ఎకరాకు 15 వేల ఖర్చులకు పెట్టిన పొట్ట దశలో ఉన్న ప్పుడే నదిలో నీరు లేక ఎత్తి పోతల పథ కానికి నీరు అందక వేసిన పంటలన్నీ ఉండి పోయ్యాయి.. నష్టం తప్ప ఏమి మిగలలేదు.

కొంకల్ ఈరప్ప. సుకర్ లింగంపల్లి రైతు

దోపిడీ పాలనకు చమర గీతం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు చేసిన అవినీతి పై చట్టబద్ధంగా చర్యలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అరాచకాలు, ఆక్రమణలు, దోపిడీ రాజ్యం పోయి, ప్రజలు స్వేచ్ఛగా, సంతోషంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో జీవించే అవకాశం ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ కల్పించిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 12, 26, 33, 45వ వార్డు కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ మునీర్, కౌన్సిలర్ చిన్న, కౌన్సిలర్ ఉమర్ తో పాటు 200 మంది నాయకులు, కార్యకర్తలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అరెస్టు తో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీ పరిస్థితి అర్థమౌతుందన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ తో పాటు ఓ డజన్ మంది,ఇక్కడ మాజీమంత్రి తో ఓ అరడజన్ మంది ఉంటారని తెలంగాణ గడ్డపై ఇంకా బిఆర్ ఎస్ ఉండదన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్య మంత్రి, మంత్రులు , ఎమ్మెల్యే లు చేసినటు వంటి అరాచకాలు, అవినీతి పై చట్టబద్ధంగా చర్యలు ఉంటాయన్నారు. తప్పకుండా వారు జైలుకు వెళ్ళడం తథ్యం అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కూడా చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ, ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా దండు కోవడం దాచుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదు అని, అభివృద్ధి మాటున అరాచకాలు, ప్రశ్నించిన వారిపై కేసులు తప్ప బిఆర్ఎస్ నాయకులు చేసిందేమిలేదని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల సమయంలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి ప్రజలను తప్పు దోవ పట్టించిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని, పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని, పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రతి క్షణం పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి లో అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతున్నదని, అందులో భాగంగానే, ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన మూడు నెలలు నిండకుండానే 3000 కోట్లతో అగ్రికల్చర్, వెటర్నరీ, నర్సింగ్ కళాశాల లతో పాటు నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయం లో లా కళాశాల తో పాటు, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం ఎఐసిటి అనుమతుల కోసం మౌళిక మైన ఆదేశం ఇవ్వడం జరిగింది అని, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు అనుమతి ఇచ్చారని, మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు లో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలకు 40 కోట్ల రూపాయలు అనుమతులు హైదరాబాద్ లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ పనులు ప్రారంభం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. .ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యెన్. పి వెంకటేష్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్ మునీర్, కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, మోతినగర్ కౌన్సిలర్ పాషా, కౌన్సిలర్ గిరి, కౌన్సిలర్ చిన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కెరి అనిత, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అన్వర్, మాజీ కౌన్సిలర్ బి.శివ శంకర్, తఖి, రమేష్ , మహ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణులు ఆరోగ్యం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

భారత దేశంలోని బాల బాలికలకు,గర్భవతులకు (ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు) పుష్టికరమైన ఆహారము (సంపూర్ణ ఆహారం) అందటంలేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వం, అంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టిందని మహమ్మదాబాద్ సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ అన్నారు. పోషణ మాసంలో భాగంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ 2 లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసిన అంగన్వాడీ టీచర్ యం ప్రియాంక. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మహమ్మదాబాద్ మండలం సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ మాట్లాడుతూ.. ఈ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం గుడ్లు. పాలు. ఆకుకూరలతో కలిపిన పప్పు అన్నం. గర్భవతులు.బాలింతలు. తప్పకుండా తీసుకోవాలని అన్నారు. గర్భవతులు ఈ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. అలాగే ప్రీ స్కూల్ కి వచ్చే పిల్లలకు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ టీచర్ గృహ సందర్శన చేసి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విషయంలో సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు. అంగన్వాడీ టీచర్స్. అరుణ. లలిత. పాఠశాల హెడ్మాస్టర్ సరిత.అలాగే రాధిక వేణు గౌడ్. తిరుపతమ్మ. తదితరులు పాల్గొన్నారు..

మరో తిరుపతి వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి

- 22 నుండి 27 వరకు జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెం గ్రామంలో అడ్డగట్టుపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పేదల తిరుపతిగా పేరుగాంచింది. ఈ ఆలయం 1978-1981 ఏండ్ల మధ్యకాలంలో గుడ్ల నర్వ నివాసి చింతకుంట నరసింహారావు వట్టెం శివారులో గల అడ్డగట్టు కుసుమ హరినాథ ఆశ్రమం నిర్మించుకుని కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని నిర్మించాలన్న కోరిక కలిగింది. పురాతన విగ్రహాని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ సహాయంతో దేవాలయ పునర్దించాలని అధికారుల అండదండలతో ప్రజాప్రతిథుల స్పందనతో భక్తుల ధన సేకరణ సహాయంతో దేవాలయాన్ని నిర్మాణాన్ని పూర్తి చేయలని వట్టెం గ్రామం వాస్తవ్యులకు సందడి రంగారెడ్డి 1983లో సివిల్ ఇంజనీర్ పనిచేసేవారు అతనికి శ్రీవారి దేవాలయాన్ని నిర్మించాలని కోరిక మెండుగా ఉండేది. ఈ విషయాన్ని సీవీ.నరసింహారావు తెలుసుకొని వారి సహాయాన్ని దేవాలయ నిర్మాణ కార్యక్రమాలకు అర్థించినాడు. అదే సమయంలో జి.నారాయణరావు, ఐఎఎస్ కలెక్టర్ మహబూబ్‌నగర్ పనిచేస్తుండేవారు. నరసింహారావు వల్ల రంగారెడ్డి గూడ నారాయణరావుకు పరిచయం ఏర్పడినది. దేవాల నిర్మాణమునకు నరసింహారావు సహకరించవలసిందిగా రంగారెడ్డి కోరినారు. ఆ తర్వాత సందడి రంగారెడ్డి ఆ గ్రామంలోని పెద్దలను ప్రభుత్వ ఉద్యోగాలను పిలిచి గ్రామంలో శ్రీ చెన్నకేశవ దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేసి నరసింహారావు అభిప్రాయమును తెలిపారు. ఆ సమయంలో పెద్దలు వ్యతిరేకించారు. అయినా పట్టువీరని భగీరథునిగా రెండవ పర్యాయం సమావేశం ఏర్పాటు చేసి దేవాలయ నిర్మాణాన్నికి ఒప్పించగా 1983లో దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత దేవాలయ నిర్మాణానికి 1985లో రంగారెడ్డి స్వచ్ఛంద పదవి విరమణ చేసి శేష జీవితం కాలమంతా భగవంతునికి అంకితం కావాలనే ఆలోచనతో నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఆ సమయంలో బత్తిని మన్యంరెడ్డి, సందడి ప్రతాపరెడ్డి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఉండవారు వీరు గాక గుబ్బ సత్యనారాయణ కాంట్రాక్టర్‌గా పనిచేస్తుండేవారు. ఆ గ్రామంలో పురోహితులైన పల్లెల రామచంద్ర శాస్త్రి సహకారంతో నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించారు.దేవాలయ నిర్మాణానికి ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌లో తాత్కాలిక కమిటీ రిజిస్టర్ చేయించి డిపార్ట్‌మెంట్ వారి ప్లాన్ ప్రకారం దేవాలయ నిర్మాణానికి రూ.1లక్షా 9వేలు మంజూరు చేశారు. నిబంధనల ప్రకారం మార్జిన్ మనీగా రూ.21వేలు బ్యాంక్‌లో జమ చేయాల్సి ఉండగా ఆ తర్వాత సీవీ.నరసింహారావు, కన్వీనర్ కే.చంద్రారెడ్డి, ఎస్.రంగారెడ్డి, బి.మన్యం రెడ్డి మరికొందరు సభ్యుల భక్తుల సహాయంతో డబ్బును సమకూర్చి బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆ గ్రామ దేశముఖైన రాందేవ్ రెడ్డి, గుంత రాజయ్య వారి సోదరులు గుంత నారాయణ, జి.నారాయణరావు ఐఏఎస్ భాగస్వాములై దీనికి అవసరమైన అడ్డగట్టు పర్వత భాగాన్ని సర్వే చేసి రిపోర్టు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ అన్నపురెడ్డి, శ్రీరామ్ రెడ్డి అభినందనీయులు ఈ దేవాలయ నిర్మాణానికి నాటి నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే వంగమోహన్ గౌడ్, నాగం జనార్ధన్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, జిల్లా సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు పూచుకున్న హనుమంత్ రెడ్డి, కూచుకున్న దామోదర్ రెడ్డి, వేప గోపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మహబూబ్‌నగర్ సహాయం ఎంతో గొప్పది ఆలయ నిర్మాణ ఎంత ముఖ్యమో దానికి ధ్వజస్తంభం కూడా అంతకన్నా ముఖ్యం. దీనికి శాస్త్రవేత్తమైన కర్ర కావలెను. 4 అడుగుల ఎత్తు గల కర్ర కావలసి వచ్చింది. దీని కొరకు కరీంనగర్, భద్రాచలం అడవుల సైతం శోధించారు.దేవాలయ శాఖ కమిషనర్ ఆనందరావు, అటవీశాఖ అధికారి కృష్ణమూర్తి ముందే భూ విరాళం లభించిన సుబ్బారెడ్డి ప్రశంసా పత్రలు తేదీ19.05.1986న దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరటును త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి చేతుల మీదుగా ప్రతిష్టించారు. దినదిన ప్రవర్తనమైన భక్తుల కోరిక తీర్చి చిన్న తిరుపతిగా వెలుగొందుతూ ప్రశాంత వాతావరణం కలిగిన దేవాలయంగా ప్రసిద్ధి చెందినది. రాష్ట్రం నుండి జిల్లా నల్గొండ నుండి భక్తులు స్వామివారి దర్శనం కోసం అధిక మొత్తం భక్తులు వస్తుంటారని ఆలయ కమిటీ తెలిపారు. ఈనెల 22 నుండి 27 వరకు జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు.



నవతెలంగాణ
వనపర్తి
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

సమాచారం కోసం దరఖాస్తు : సీపీఐ (ఎంఎల్)

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం సీపీఐ (ఎం.ఎల్) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి అమరచింత మున్సిపాలిటీ ఏర్పాడి నాటి నుండి ఇప్పటివరకు ఏఏ పథకాలకు క్రింద నిధులు మంజూరు అయ్యాయి ?ఎన్నెన్ని నిధులు వచ్చాయి? నిధులు వ్యయం ఏఏ పథకాలకు ఎంతెంత ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు మిగిలిన నిధులు ఎన్ని ?అలాగే మన మున్సిపాల్టీకి సంబంధించిన ఆదాయవ్యయాలు ఎంతెంత జరిగాయి ?సిబ్బంది ఎందరు? జరుగుతున్న ఖర్చు ఎంత? వాటికి సంబంధించిన పూర్తి వివరాలు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కే రాజన్న ,పట్టణ కార్యదర్శి సామెల్ ,కురుమన్న, భక్తరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా సమస్య పై ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి,కత్తేపల్లి, తూంపల్లి గ్రామాలలో మంచినీటి సరఫరా సమస్యపై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బుధవారం నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సమస్యల పై వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపల్లి జి మహేశ్వర్ రెడ్డి, డి శ్రీనివాసులు ఆరేపల్లి, ఆర్ నాగన్న ,భాస్కర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీసం మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు పోలింగ్ కేంద్రాల రోడ్డు నిర్ధారణ కొరకు గురువారం నాడు ఖిల్లా గణపురం మండలం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లను రోడ్డువారిగా తిరుగుతూ ఆయన పరిశీలించారు ప్రాథమిక పాఠశాల ముందరి తండా పోలింగ్ కేంద్రం సంఖ్య 13, వెనక్కి తండా 12, మామిడి మాడలు 10, 11 సరికేలాపూర్ లో 15, 16, అప్పారెడ్డిపల్లిలో 17, 18 మల్కిమియా పల్లెలో 20, బోడుగట్టు తండాలో 19/ఎ, రోడ్డు మీది తండాలో 23 పోలింగ్ స్టేషన్లను ఆయన సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లో ఓటర్ల జాబితాను పరిశీలించారు డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయని బీపీఎల్‌ఓ లను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయసు దాటిన వారిని దివ్యాంగుల పేర్లను జాబితాలు మార్కింగ్ చేయాలని ఆయన ఆదేశించారు పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు లైట్లు ఫ్యాన్లు త్రాగునీరు మరుగుదొడ్లు, ర్యాంపు వంటి మౌలిక వసతులు ఉండే విధంగా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లో సందర్శనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను సైతం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులు 100శాతం హాజరయ్యేల చూడాలన్నారు. బడిబాయట పిల్లలు ఎవరు ఉండకూడదని ఆయన ఆదేశించారు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. మామిడి తాండ్ర ముందరతాండ పాఠశాలల్లోని విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు సమర్థాలను ఆయన పరిశీలించారు. గణితం తెలుగు అభ్యాసన సామర్థ్యాలని పరిశీలించారు గణితం తెలుగు అభ్యసన సామర్థ్యాలని ఆయన పరిశీలించారు. వెలికి తండా అంగన్వాడీలో స్టాక్ రిజిస్టర్ మరియు పోషకాహార సామాగ్రిని విలువలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఘనపూర్ ఎమ్మార్వో ఆర్ పాండు, ఎంపీడీవో టి వెంకటాచారి, పాఠశాలల ఉపాధ్యాయులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితా పరిశీలన

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం పోలింగ్ కేంద్రాల రూట్ నిర్ధారణ కొరకు పెబ్బేరు శ్రీరంగాపురం మండల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషనులను రూటు వారిగా తిరుగుతూ ఆయన పరిశీలించారు. పెబ్బేరు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 196 ,197,198 199,200,201, 202,203, 204,205,242,243 లను శ్రీరంగాపురం మండల పరిధిలోని 230,231,232, 237, 238,239,240,241, 211,212, పోలింగ్ స్టేషనులను ఆయన సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లో ఓటర్ జాబితాలను పరిశీలించారు .డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బిఎల్‌ఓ అధికారులు అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయసు దాటిన వారిని దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎమ్మార్వో వి లక్ష్మి ఆర్ఐ రవీందర్ ,శ్రీరంగాపురం ఎమ్మార్వో మురళి ,రాధాకృష్ణ ,ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు,రక్తదానం చేయుటకు ముందుకు రావాలి



నవతెలంగాణ - ఆత్మకూరు

రక్తదాతలు, రక్తదాన శిబిరం నిర్వాహకులు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామంలో ఏప్రిల్ ఒకటవ తేదీన గోవిందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా రావాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ రక్త నిధి కేంద్రాలలో సరైన రక్త నిలువలు లేకపోవడంతో రక్తం కొరత ఏర్పడి రక్తం అవసరం ఉన్న రోగులు ఇబ్బంది పడి పరిస్థితి నెలకొనే ఆస్కారం ఉన్నందున రక్తదాతలు, రక్తదాన శిబిరం నిర్వాహకులు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్ తెలియచేయడంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేందర్ కుమార్ పలువరు క్యాంప్ నిర్వాహకులతో పాటు పెబ్బేరు మండలం శాఖపూర్ గ్రామానికి చెందిన గోవిందును సంప్రదించగా వారు వెంటనే స్పందించి మా గ్రామం శాఖాపూర్ లో ఏప్రిల్ ఒకటో తేదీ రోజు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని ముందుకు రావడంతో వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జిల్లా చైర్మన్ జిల్లా వైద్య అధికారి ఆహ్వానించడం జరిగింది ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో మండల పరిసర గ్రామాల ప్రజలు యువతి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున రక్తదాతలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలక మండలి సభ్యులు హైమద్ బిన్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షం వేడుక



నవ తెలంగాణ - పెబ్బేర్

పోషణ పక్షం వేడుక మార్చి 9 నుంచి 23 వరకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వై శాఖాపూర్ గ్రామంలో 1,2,3,వ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిడిపిఓ లక్ష్మమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవి, మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పటి నుంచి చిరుధాన్యాలతో కూడిన పోషకాహారము, ఆకుకూరలు, కూరగాయలు, పాలు పండ్లు తీసుకోవడం గురించి గర్భిణీల కోసం ఆరోగ్యకరమైన ఆహార పద్ధతుల గురించి ఆహార నియమాల గురించి ఆరోగ్య పరీక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు ఇవ్వడంపై పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టడం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వడం ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వడం మరియు 24 నెలల వరకు తల్లిపాలు కొనసాగించడం గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. చిరుధాన్యాలతో చేసిన వంటకాల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, ఏఎన్ఎం దీవెనమ్మా, అంగన్వాడీ టీచర్స్ తిరుపతమ్మ,రమాదేవి, జయమ్మ,ఆశా కార్యకర్తలు భారతి,సుకన్య,వీరమ్మ,సరితా,గర్భిణీలు,బాలింతలు,పాల్గొన్నారు.

22న చలో చిన్న చింతకుంట : ఏఐటీయూసీ



నవతెలంగాణ - ఆత్మకూర్

బీడీ కూలి రేట్లు పెరగాలని ఏఐటి యూసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర బీడీ ఫెడరేషన్ వనపర్తి జిల్లా22 మార్చ్2024 చలో చింతకుంట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు రాబర్ట్ అన్నారు.. ఈ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని పెన్నిచర్ల గ్రామంలో బీడీ కార్మికుల దగ్గరికి వెళ్లి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసర వస్తువుల రేట్లు పెరిగిపోతున్న బీడీ కూలి పెరగలేదు. బీడీ యజమానులు కార్మికుల దగ్గర దోపిడి చేస్తున్నారు 1000 బీడీలకు సరిపడ పోవా కు ఆకు వెయ్య కుండా వేయ్యి బీడీలకు బదులు 1050 బీడీలు ఎక్కువ50 తీసు కుంటూ జులుమానలు విపరీతంగా వేయడం గత రెండు సంవత్సరాల కిందట 207 రూపాయలు కూలి ఇస్తామని యజమాన్యాలు ఒప్పుకొని 26 రోజులు పని ఇవ్వకుండా ,పక్కల చిన్న చిటుకు బీడీ ఫ్యాక్టరీలను తెరిపిచ్చి 180 రూపాయలకు 1000 బీడీలను తయారు చేయించుకుంటున్నారు. కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయకుండా పీఎఫ్ పెటుకుని ఫారం గ్రాడ్యుయేట్ అమలు చేస్తలేరు, కార్మికుడు మరణిస్తే మట్టి ఖర్చులకు 10,000 కార్మిక సంఘాలతో ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన వృత్తి పి ఎఫ్ ఫారం ఉంటే పింఛన్ ఇస్తామని చెప్పుతున్న ఇవ్వకపోవడం సరైనది కాదని అన్నారు.

'జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే 'జయప్రదం చేయాలి

నవతెలంగాణ - ఆత్మకూర్

జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన ఈ నెల 23న దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) ఇచ్చిన 'జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే' పిలుపును రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మధు గౌడ్ బి మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 23 శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో ఉదయం 9.30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల్లోని జర్నలిస్టులు అందరూ సకాలంలో జిల్లా కేంద్రానికి రాగలరని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలను అందించాలి. సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలి

నవతెలంగాణ - వనపర్తి



వచ్చే హరితహారానికి మొక్కలు వనపర్తి జిల్లా నుండి వాడుకునే విధంగా నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు గురువారం నాడు పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామ పరిధిలోని అడవిశాఖ నర్సరీని ఆయన సందర్శించి పరిశీలించారు వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు పోసి ఎప్పటికప్పుడు బ్యాగులు మారుస్తూ మొక్కలను సమీక్షించాలని ఆయన సూచించారు వచ్చే హరితహారం కార్యక్రమానికి జిల్లాకు అవసరమైన మొక్కలు జిల్లాలోని నర్సరీల నుండే వాడుకునే విధంగా చూడాలని ఆయన సూచించారు మొక్కల పెంపకం గురించి ఆయన ఆరా తీశారు చనిపోయిన వారి స్థానంలో మరో మారు విత్తనాలు వేసి ముక్కలు వచ్చే విధంగా చూడాలని ఆయన సూచించారు ఎండాకాలంలో ముక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు నర్సరీలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడు వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు వారి పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు కూలీలు దినసరి కూలి పెంచాలని వారు కలెక్టర్ ను కోరారు స్పందించిన కలెక్టర్ ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం పెరిగే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ప్రభుత్వం ఆమోదిస్తే తప్పకుండా పెరుగుతుందని ఆయన తెలియజేశారు

కడుపు కొట్టేందుకే అమలు కానీ హామీలు

- ఉసురు పోసుకునెందుకే కాంగ్రెస్ పాలన
- కరెంటు లేదు,నీళ్ళు లేక రైతుల విలవిల
- నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ ...
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పంటల పరిశీలన



నవతెలంగాణ - మదనాపురం

ప్రజల కడుపు కొట్టేందుకు అమలు కానీ హామీలను కాంగ్రెస్ ఇచ్చిందని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ సమీపంలో కౌలు రైతులు చెన్నయ్య, గట్టన్న వరి పంటలను పరిశీలించి మాట్లాడారు.కరెంటు సరిగ్గా లేక నీళ్ళు అందక కష్టపడి పంట వేసుకున్న రైతులకు నిరాశ మిగిలిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పంటలకు నీళ్ళు పుష్కలంగా అందేవన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు మేలు చేయకుండా అధికారమే అహంకారం అన్నట్లుగా ప్రవర్తిస్తుందన్నారు.డిసెంబర్ 9తరువాత అందరికీ రుణమాఫీ,రైతు బంధు,మహిళలకు చేయూత అంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ నేడు అట్టి హామీలను విస్మరించడమే కాకుండా రాష్ట్ర ప్రజానీకాన్ని అయోమయంలోకి నెట్టిందన్నారు. పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు ఎకారానికి పదివేల రూపాయలను ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఎంతసేపు గత ప్రభుత్వం గురించి,కేసీఆర్ గురించి ఆరిపోసుకోవడం తప్పితే అధికారంలోకి వచ్చినాం ప్రజలకు ఎలా ఉపయోగ పడాలి అనే ధ్యాసనే కాంగ్రెస్ లో లేదని విమర్శించారు. ఎకరాలలో వేసుకున్న పంటలను మూగ జీవాలకు వదిలేసి కన్నీరు పెట్టుకుంటున్న రైతులు వేల రూపాయలు నష్టపోయారని అలాంటి వారికి అండగా నిలబడి,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసిలు పొగాకు విశ్వేశ్వర్,వంగూర్ బాలమనెమ్మ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ రెడ్డి,బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పంచులు శివశంకర్,శ్రావణి,కోట్ల రాములమ్మ తిరుపతయ్య,మదనపురం పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,నాయకులు,రైతులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

- ఆకట్టుకున్న ఎం.వి.రామన్ పాఠశాల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన
- ఘనంగా పాఠశాల 35 వసంతాల ముగింపు వేడుకలు



నవతెలంగాణ ఆత్మకూర్

ఆనందోద్రేకభరితమైన పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఆన్సీ శ్రీధర్ గౌడ్, వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో గల ఎం.వి. రామన్ పాఠశాల నందు ఏర్పాటుచేసిన గ్రాండ్ సబ్జెక్ట్ ఎక్స్పో మూడవరోజు విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి.ఈ విజ్ఞాన ప్రదర్శన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగినది. సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి పది గంటల వరకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల 35 వసంతాల ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగా వైభవంగా ఆనందోత్సాహాలతో ఘనంగా ముగించుకు న్నారు.ఇట్టి ముగింపు కార్యక్రమాల్లో బాణసంచా మరియు విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి.ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నడం జరిగింది మరియు ప్రజాప్రతినిధులు,అధికారులు పాఠశాల విద్యా ర్థుల తల్లిదండ్రులు పట్టణం నలువైపున ఉన్న ప్రాంత ప్రజ లు మరియు వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనను,విద్యార్థుల నైపుణ్యాలను అభినందిస్తూ,ఇట్టి అద్వితీయమైన కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ గారికి,ప్రిన్సిపల్ శ్రీమతి ఆన్సీ శ్రీధర్ గౌడ్ గారికి విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనకు లభించిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం పట్ల వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ గారు మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి ఆన్సీ శ్రీధర్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్ర మానికి సహకరించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు,పాఠశాల సిబ్బందికి,విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను తిలకించిన ప్రతి ఒక్కరికి మరియు ప్రజాప్రతినిధులకు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ఈ గ్రాండ్ సబ్జెక్ట్ ఎక్స్ పో కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందోత్సవాలతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకున్నారు.

మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు



చిన్నంబావి: మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెల్డింగ్ షాప్ యజమాని సయ్యద్ కుటుంబ సభ్యులు హుస్సేన్ మియా, ముస్రత్ భాను వారి జ్ఞాపకార్థం చిన్నంబావి మండల కేంద్రంలో బస్ స్టాప్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవానికి కొల్లాపూర్ ఆర్టిసి డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్ ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణికుల దాహార్తిని తీర్చడం ఎంతో ఉపకారం అదేవిధంగా చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సయ్యద్ను అభినందించారు. ప్రతి ఒక్క రూ ఏదోరకంగా సేవా గుణాన్ని అలవర్చుకోవాలనిప్రతి రోజు నిత్యం వివిధ గ్రామాల ప్రజలు వారి అవసరాల కోసం చిన్నంబావి మండల కేంద్రానికి వస్తుంటారు ప్రజలు ప్రయాణికులు తాగునీటికి ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసిన సయ్యద్ మంచి నిర్ణయం తీసు కొని గత కొన్ని సంవత్సరాలుగా వేసవి కాలంలో ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి వివిధ గ్రామాల ప్రజల మన్ననలు పొందుతున్న సయ్యద్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు అగ్గన్నగారి శ్రీలత ప్రతాప్ రెడ్డి మండల సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ చిన్నంబావి మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు నంది పుల్లారెడ్డి వడ్డెమాన్ బిచ్చన్న తెలుగు మధు ఆంజనేయులు శరత్ బాలస్వామి పాల్గొన్నారు.

ముస్లింల సమస్యలను తీర్చాలని ఎమ్మెల్యే వినతి



నవతెలంగాణ - మదనాపురం

ముస్లింల సమస్యలను తీర్చాలని కోరుతూ మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ముస్లిం సోదరులు వనపర్తి జిల్లా మైనారిటీ కార్యదర్శి, నూర్ మస్జిద్ కమిటి అధ్యక్షులు ఖాజా మైనద్దిన్,మండల మైనారిటీ ఉపాధ్యక్షులు నజీర్ అధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వ కంగా కలిసి వినతి పత్రం అందజేశారు.దుప్పల్లి గ్రామంలో ముస్లిం కమ్యూనిటీహాల్, షాదిఖానను ఏర్పాటు చేస్తే అంద రికి సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఈ సందర్భంగా జిఎంఆర్ సుముఖత చూపించారని వారు తెలిపారు.అంతకు ముందు ముస్లిం సోదరులు అందరూ కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,సోదరులు ఖాసిం, సుల్తాన్,చాంద్ పాషా, షర్ఫద్దిన్,ఖాసిం,ఆఫ్రిధ్,గౌస్,సాదిక్, మహిమూద్, నిరంజన్, వహీద్, ఖాజావలి,ఖాదర్, సలీం,అమీన్, నవాజ్, పాషావలి, సమీర్,బాబర్ తదితరులు ఉన్నారు.

ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా లక్ష్మీకాంతాచార్యులు



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య సంఘం ఆత్మీయ సమ్మేళనం లో బాగంగా రాష్ట్ర కార్యవర్గానికి గాను వనపర్తి జిల్లా తరుపున పి.వి లక్ష్మీకాంత్ చార్యులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి తెలంగాణ రాష్ట్ర దూప దీప అర్చక సంఘం సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి ఎన్నికను రాష్ట్ర అధ్య క్షులు కార్యవర్గం ఆమోదించి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రస్తుతం సంఘం జిల్లా అధ్యక్షులుగా లక్ష్మి కాంతాచార్యులు పనిచేస్తున్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బజార్లో వీరాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. రోడ్డు విస్తరణలో భాగంగా దేవాలయం పనులను ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ గుడి నిర్మాణం కోసం ఆయన సొంత డబ్బులు ఐదు లక్షలు ఇవ్వడం జరిగింది. అనంతరం కాళికామాత దేవి దర్శనం చేసుకుని ఈ రెండు దేవాలయాల నిర్మాణం కోసం సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట నీల స్వామి ఎర్ర శీను బాలస్వామి రామస్వామి రవి తదితరులు ఉన్నారు

నవతెలంగాణ
నవ్యత్వ తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com



డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో గురువారం డీవైఎఫ్ఐ గ్రామ కమిటీనీ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ కన్వీనర్‌గా రామ్ కుమార్ గౌడు, కో-కన్వీనర్‌గా నాగేశ్వరరావు, సభ్యులుగా రమేష్, నాగరాజు, కిరణ్ రావు, ముఖ్య సలహాదారుగా నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి.నరసింహ హాజరయ్యారు.

గురుకుల ఉద్యోగం సాధించిన అంబిక



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కుప్పగడ్డ గ్రామానికి చెందిన గోరటి అంబిక ఇటీవల వెలువడిన గురుకుల టీచర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకుల టీచర్‌గా ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అంబికను ఆమె తల్లిదండ్రులు పరేశా, అలివేల దంపతులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నారకట్ల రమేష్ శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.

పాల బిల్లుల కోసం పాడి రైతుల ఆందోళన..



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లిలో విజయ పాల కేంద్రంలో పాలు పోస్తున్న రైతులు పాల బిల్లులను అందజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆందోళన చేశారు. గత రెండు నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో ఆందోళన చేపట్టిన రైతులు మాట్లాడుతూ విజయ డైరీ తమకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో వేసవిలో పశుపోషణ ఇందుకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ డైరీ డీడీని కలిసి 10రోజుల్లో డబ్బులు వచ్చేవిధంగా డీడీ, మేనేజర్‌తో మాట్లాడి రైతులకు బిల్లు అందజేసేందుకు కృషి చేస్తానని గ్రామ విజయ డైరీ చైర్మన్, కార్యదర్శి, సిబ్బంది హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజయ డైరీ రైతులు పాల్గొన్నారు.

బాధిత కుంటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మయ్య (55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కోసం రూ.5వేలు వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, ఊరుకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, నీరటి ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల రాములు, గుండాల చెన్నయ్య, దార వెంకటయ్య, నాగరాజు యాదవ్, దార రమేష్, దార ప్రవీణ్, కొప్పుల వెంకటయ్య, దార బంగారు, కొప్పుల హరిష్, కొప్పుల జంగయ్య, కొప్పుల మహేష్, శివ, మహేష్, పానాది శ్రీశైలం పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా మల్లు రవి ఎంపిక పట్ల హర్షం



నవ తెలంగాణ- వంగూరు

డాక్టర్ మల్లు రవి పిలిస్తే పలికే నాయకుడని, గత 30ఏండ్లుగా కాంగ్రెస్ విజయం కొరకు ప్రతిరోజు ప్రజల వైపు ప్రజల పక్షాన నిలబడి ప్రజల గొంతుక అవి వినిపిస్తూ ప్రజల మధ్యనే ఉండి కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు పోరాడిన డాక్టర్ మల్లు రవికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ రావడంతో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు చింత సత్తి, రావుల శ్రీనివాసులు, భాస్కర్, వెంకటేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం




నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఊరుకొండ మండల కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షల విలువచేసే సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నేతలు పాతర్ల తిరుపతయ్య, జంగయ్య, రాజు, జగదీశ్, శ్యాంసుందర్ ప్రారంభించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

స్థానికులకే నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్



నవతెలంగాణ -కల్వకుర్తి

జిల్లాలో పుట్టి పెరిగి, పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న స్థానిక నాయకులకే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. నేను న్యాయవాద వృత్తి లోపల సాగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నానని చెప్పారు. పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. మమ్ములను సంప్రదించకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 45 సంవత్సరాలుగా స్థానికేతరులు జిల్లా ప్రజలపై ఆధిపత్యం చలాయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు ఓడిపోయిన వ్యక్తికి ఎంపీ టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పార్లమెంటు పరిధిలో దాదాపు నాలుగు లక్షల పేజీలకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. పైరవీకారులకు అండగా ఉండే నాయకులకు పార్టీ టికెట్ ఇస్తే ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే స్థానిక నాయకులకు పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, ఈవీఎంల భద్రతకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుకు సంబంధించి గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రాంగణంలో చేపట్టాల్సిన



ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలిచ్చారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల వారీగా ఈవీఎంల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే రూట్ మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత తదితర అంశాలపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం కొల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల తదితర అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంట అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కొల్లాపూర్ తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



పదో తరగతి పరీక్షల కేంద్రాల తనిఖీ

పెద్దకొత్తపల్లి : జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న రెండు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగు తున్న తీరును వారు పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలిం చి, అధికారులు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఏఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, తాగునీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్‌తో, ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎవరిని అనుమతించొద్దని భద్రతను సిబ్బందిని ఆదేశించారు. గురువారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 10,526 మంది గాను 10,504 మంది విద్యార్థులు హాజరు కాగా 22మంది గైర్హాజరైనట్లు డీఈవో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్, డీఈవో, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 28 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.



పశువులకు గాలికుంటు 'టీకాలు'

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని పశు వైద్యాధికారి జీ.వి.రమేష్, సిబ్బంది గురువారం పలు గ్రామాలను తిరిగి రైతులకు పశువులకు సోకుతున్న గాలికుంటు వ్యాధి పట్ల రైతులకు అవగాహన కల్పించారు. సింగవరంలో రైతుల దగ్గరికి వెళ్లి అక్కడ ఉన్న పశువులను పరిశీలించి గాలికుంటు వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు గాలికుంటు వ్యాధి వ్యాపించకుండా తీసుకోవాల్సిన చర్య లను వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు సోకడం వలన పాల దిగుమతి తగ్గిపోయి పశువులు గర్భాన్ని కోల్పోవడం, నిరసించి పోవడం దూడలు చనిపోవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. గాలికుంటు వ్యాధి గాలి ద్వారా,





గాలికుంటు వ్యాధి తోకిన ఒక పశువు తిన్న గడ్డిని మరొక పశువు తినడం వలన వీటి నోట్లో నుండి వచ్చే చుంగ మరొక పశువు నోటిలోకి వెళ్లడం వలన ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి 60 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పశువులకు గాలి ద్వారా వ్యాధి సోకుతుందన్నారు. దీని నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే వ్యాధి అత్యధిక మోతాదులో సోకే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వెల్దండ : రైతులు తమ పశువులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలనీ మండల పశు వైద్యాధికారి శ్యాం సుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతుల పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, రియాజ్, వెంకన్న, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్, విశాల్ పాల్గొన్నారు.

కన్న కొడుకును కడతేర్చిన కసాయి తల్లి

- అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఘాతుకం
- బెడ్ షీట్‌లో చుట్టి నీటి తొట్టిలో వేసిన వైనం
- నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-బిజినేపల్లి





చీకటిలో కొనసాగిస్తున్న తన అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడన్న కోపంతో కన్న కొడుకు దేగ హరికృష్ణ(11)ను ఓ కసాయి తల్లి కడతేర్చిన ఘటన కలకలం రేపింది. బంధువులు, గ్రామస్తులు గురువారం తెలిపిన వివరాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన దేగ రమీందర్, దేగ లక్ష్మిలు ఇద్దరు భార్యభర్తలు. వారికి ముగ్గురు కొడుకులు ఉండగా వారిలో చిన్నవాడైన హరికృష్ణ తల్లిదండ్రుల వద్దే ఉంటూ చదువుకుంటున్నాడు. పెద్ద కుమారులు ఇద్దరు గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్నారు. భర్త రవీందర్ మద్యానికి బానిస కావడంతో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఫుల్‌గా తాగిన భర్త మద్యం మత్తులో నిద్రించిన తర్వాత అక్రమ సంబంధం ఉన్న వ్యక్తి ఇంటికి రావడాని హతుడు హరికృష్ణ చూశాడని గుర్తించిన తల్లి కొడుకు అడ్డు తొలగించుకోవాలని మర్మాంగాలపై గాయపర్చడం తో పాటు రోకలిబండతో తలపై బలంగా కొట్టి బట్టలు చుట్టి ఇంటి ముందున్న నీటి తోటిలో వేసింది. నీటితోటిలో పడిమృతి చెందాడని భర్తను గ్రామస్తులను నమ్మించే ప్రయత్నం చేసింది. కానీ అనుమానం వచ్చిన బంధువులు నిలదీయడంతో తానే చంపినట్లు ఒప్పుకుందని బంధువులు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాలుడి శవాన్ని పోస్టుమార్టంకు తరలించి నిందితురాలిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడి తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

చెట్ల మొదటే చెత్త కల్చేస్తుండ్రు..

- తడి చెత్త పొడి, చెత్త వేరు చేసే విధానం శూన్యం
- లక్షలు ఖర్చు.. నిరుపయోగంగా డంపింగ్ యార్డు
- పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ - ఉప్పునుంతల



భూమిపై మానవ సమాజం పెరిగే కొద్దీ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అంటూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడమని చెప్పడమే గాక పర్యావరణ రక్షణ మన విధి మన కర్తవ్యం అందుచేత చెట్లను పాతండి పెంచండి అని ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు, పాలకులు స్టేజీలపై పర్యావరణ కాలుష్యము నియంత్రణకు చెట్లు పెంచాలని పదేపదే ఉపన్యాసాలు ఇస్తుంటారు. మండల కేంద్రంలో, పరిధి గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం లేక కాలుష్యం పెరిగి వాతావరణం దెబ్బతింటుంది. ఇది ఇలా ఉండగా బుధవారం మండలా కేంద్రంలో మండల ప్రజా పరిషత్, రెవెన్యూ, అగ్రికల్చర్ కార్యాలయాల ముందే చెత్త నిర్వహణ అధ్వానంగా తయారైంది. ఇప్పటికీ ఇక్కడ 90శాతం మేర చెత్తను కల్చేస్తున్నారు. దీనివల్ల పొగ రావడంతో పాటు చెట్ల అంచునే ఉన్న చెత్త కాల్చడంతో వేసవి ఎండలకు వట్టి బారిన పడిన చెట్లు అగ్ని ఆహుతికి గురై పక్కల ఉన్న చెట్లు కాళీ నష్టం వాటిల్లి ఎండ్ల తరబడి పెంచిన మొక్కలు ఒక్కసారిగా అగ్ని బారిన పడుతున్నాయి. పలు గ్రామాల పరిధిలో ఉన్న రోడ్డు ఇరువైపులా నాటిన చెట్లు ఉపాధి కూలీలు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ కంప చెట్లను, చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌లకు తరలించకుండా వేపుగా పెరిగిన చెట్ల మధ్యనే నిప్పు రాజేసి మంటలు పెడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పరిధిలో ఉన్నటువంటి చెట్ల మధ్యలో మంటలు పెట్టకుండా, మొక్కలకు నీరు అందించే విధంగా పలు సూచనలు తెలిపి ఎప్పటికప్పుడు విధినిర్వహణలో తనిఖీలు నిర్వహిస్తూ మొక్కలను సంరక్షణ చర్యలు చేపట్టి కాపాడే బాధ్యత అధికారులకు ఎంతైనా ఉందని మండల స్థాయి గజిటెడ్ అధికారుల ముందే చెట్ల మొదట పొగ మంటలు వీస్తున్న అధికారులకు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



కాలుష్యాన్ని నివారిందాం..
పర్యావరణాన్ని పరిరక్షిందాం : డీఈఓ

కందనూలు : జాతీయ హరిత దళాలు (ఎన్‌జీసీ), జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ ఫ్రమ్ వేస్టేజ్ ఎగ్జిబిషన్ ప్రోగ్రామ్‌ను బుధవారం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నాగర్‌కర్నూల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ వాడిపడేసిన వస్తువులతో ఉపయోగకరమైన వస్తువులు తయారీలో ఉపాధ్యాయులు విద్యార్థులు చాలా కృషి చేశారన్నారు. ఒకసారి వాడిపడేసిన ప్లాస్టిక్లతో ఉపయోగకరమైన వస్తువులను తయారుచేస్తే కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి, రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది వడ్డేమాన్, మూడో బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్, కన్సోలేషన్ బహుమతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నచర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రకల్ విద్యార్థులు అందుకున్నారు. గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పరీక్షల పర్యవేక్షణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సెక్టోరల్ అధికారి షరిపద్దీన్, రాష్ట్ర ఎన్జీసీ కో-ఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా ఎన్జీసీ కో-ఆర్డినేటర్ రాజశేఖర్ రావు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌లో వసతులు ఏర్పాటు చేయాలి

- ఆర్డీఓ సురేష్



తెలకపల్లి : ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని వసతులు లేని పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు కల్పించాలని నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని జంగమోనిపల్లి, గట్టునెల్లికుదురు, బోరబండ తండా, పెద్దూరు, బండపల్లి, లక్నారం తదితర గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను తహసిల్దార్‌తో కలిసి ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు కల్పించాలన్నారు. మొత్తం మండలంలో 54 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అందులో 3 పోలింగ్ స్టేషన్‌లో కనీస వసతులు సక్రమంగా లేవని, వాటిలో వసతులు ఏర్పాటు చేయాలని తహసిల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, ఆర్ఐ శ్రీనివాసులు, సిబ్బంది అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి : డీఆర్‌డీఓ ఓబులేష్

తిమ్మాజిపేట : ఉపాధి హామీ పథకంలో పనిచేయు కూలీల సంఖ్య పెంచాలని డీఆర్‌డీఓ ఓబులేష్ సూచించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సమావేశంలో మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది సమ న్వయంతో వెళ్తేనే ఫలితాలు బాగుంటాయన్నారు. నర్సరీలలో పెరుగుతున్న మొక్కలకు నీరు పట్టి కాపాడాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకుముందు మరికల్, తిమ్మాజీపేట గ్రామాలలోని పల్లె ప్రకృతి వనాలను నర్సరీలను పరిశీలిం చారు. అదేవిధంగా కొనసాగుతున్న పనుల వద్దకు వెళ్లి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీఓ బ్రహ్మచారి, ఏపీఓ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
నారాయణపేట
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

హైదరాబాద్‌కు తరలిన జీ.పీ కార్మికులు



ధన్వాడ : పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.18,000 అమలు చేయాలని కోరుతూ ధన్వాడ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు బయలు దేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మట్లాడుతూ పెరు గుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం ఇచ్చే వేతనాలను క్రమంగా ఇవ్వకుండా కార్మికులను పస్తులతో పనిచేయుంచికుంటున్నదని విమర్శి ంచారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మణ్, బాలయ్య, ఉషేన్, తిర్మలమ్మ, బస్సమ్మ, బాల్‌రాజ్, నర్సిములు, వెంకటయ్య, నిరంజన్, సద్దాం తదితరులు ఉన్నారు.

ఎడ్లబండ్ల లాగుడు పోటీలు ప్రారంభం



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ముస్లాయి పల్లి గ్రామంలో నారాగడ్డ జాత సందర్భంగా ఎడ్ల బండ్ల లాగుడు పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నారాగడ్డ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డం పల్లి హన్మంతు, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్, కాంగ్రెస్ నాయకులు కావాలి తాయప్ప, విష్ణు వర్ధన్ రెడ్డి, గోవిందు, నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేటటౌన్ : పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎస్పీ యోగేష్ గౌతమ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ , గ్రౌండ్ స్కూల్ లో పరీక్ష కేంద్రాలను సందర్శించి అక్కడ పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేం దుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేం ద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని, అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించ రాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో సెల్ఫోన్‌లను ఉపయోగించరాదని,ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతిం చరాదని సూచించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సీసీ కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేం ద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచి ంచారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహి స్తూ పరీక్ష కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్పీతో పాటు సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు ఉన్నారు.



పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మరికల్ : మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. పరీక్షా కేంద్రం ఆవరణలో ఒకటి, రెండు పుస్తకాలను చూసిన కలెక్టర్ వాటిని అక్కడి నుంచి తీసి వేయాలని ఆదేశించారు. కేంద్రంలో విద్యార్థులకు తాగునీటి, ఇతర వసతి సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- పట్టించుకోని అధికారులు - ఆందోళనలో ప్రజలు



క్రిష్ణా : మండలంలోని కున్సి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది, ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయకపోవడంతో పాటు మొరుగు కావల పక్కన ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె చుట్టూ మురుగు నీరు నిలుస్తోంది. దీంతో పశువులు, గ్రామస్తులకు ట్రాన్స్‌ఫార్మర్ యమపాశంగా మారింది. ప్రతీరోజూ వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు, పశువులు ఎక్కువగా ఈ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నుంచే సంచరిస్తుంటారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళనల మధ్య కాలం వెల్లదీస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డపక్కన ఉండడంతో అదే మార్గంలో పశువులు, పొలాలకు వెళ్లే రైతులు, గ్రామస్తులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేక భారీ ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పదును ఉన్న దగ్గర అప్పుడప్పుడు ఆర్థింగ్ వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుంటే తప్పా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయరేమోనాని గ్రామస్తులు పేర్కొనడం గమనార్హం. ఇప్పటికైనా ఏ ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మతుల పనులను చేపట్టాలని స్థానికులు, గామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యుత్ అధికారి ధర్మతేజను వివరణ కోరగా.. ప్రతిపాదనలు పంపించి అనుమతులు పొందామని వెంటనే పనులు ప్రారంభించి రక్షణ కవచం ఏర్పాటు చేసి ఆ గ్రామస్తుల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

అడవులతోనే జీవరాసుల మనుగడ

- ఎర్త్ క్లబ్ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం



కోస్గి : సకల జీవరాశుల మనుగడ భూగోళం పై గల అటవీ విస్తీర్ణం పైనే ఆధారపడి ఉందని ఎర్త్ క్లబ్ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో అడవుల సంరక్షణ.. ప్రయోజనాలు..అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అటవీ విస్తీర్ణం తగ్గిపోవడంతో మానవాళి భవిత ప్రమాదంలో పడిందని తుఫానులు, భారీ వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించి తీవ్ర నష్టాలు కలిగిస్తున్నాయని అన్నారు. పట్టణీకరణ స్వార్థ పూరిత చర్యలవల్ల అడవులు అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్య జీవితంలో మనం వాడే 90శాతం వస్తువులు అటవీ ఉత్పత్తుల ద్వారా లభిస్తున్నాయని గుర్తు చేస్తూ, షాంపూలు, మందులు, ఆహార పదార్థాలు, వంటి వాటికి అడవులే మూలమని అన్నారు. వాతావరణ ప్రభావాల నుంచి అడవులు కాపాడుతాయని , ఔషధాలు తదితర ఉత్పత్తులు అందిస్తూ జీవ మనుగడకు కారణం అవుతున్నాయని అన్నారు. ప్రపంచంలోని వందల కోట్ల జనాభా ప్రత్యక్షంగానో పరోక్షంగానో అడవులపై ఆధారపడి జీవిస్తుందని అన్నారు. వాతావరణ మార్పులతో దారితీసే క్లిష్ట పరిస్థితి ఎదుర్కోవడంతో పాటు జీవుల మనుగడకు అవసరమయ్యే స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం, అరణ్యాల ద్వారా లభిస్తుందన్నారు. భూమిలేని నిరుపేదలు ఎంతో మంది అటవీ ఉత్పత్తుల అడుగుల వల్ల ఉత్పత్తుల సేకరణ ద్వారా ప్రధానంగా జీవనాధారం సాగిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుంకుడుకాయలు, నల్ల జీడి, తేనే, జిగురు, కరక్కాయ, మూలిక ఔషధాలతో పాటు పుష్పాలు, పండ్లు ఎంతోమందికి జీవనోపాధి కలిగిస్తుంన్నారు. జీవ వైవిధ్యం కాపాడటంతో పాటు నేలకోతకు గురికాకుండా అడవులు కాపాడుతాయని , భూమికి ఊపిరితిత్తులుగా పనిచేస్తూ వర్షాలు కురవడానికి పంటలు పండటానికి అడవులు తోడ్పడుతాయన్నారు. అనంతరం వివిధ రకాల అడవులు, జీవవైవిధ్యం కాపాడబడుతున్న తీరు పై వీడియో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అడవుల సంరక్షణలో తమవంతు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్లప్ప ఉపాధ్యాయులు శకుంతల, రాజశేఖర్, సుధారాణి, ఉపేందర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఇబ్బందులను తీర్చాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపాలిటీలలో సమస్యలు తదితర వాటిపై చర్చించారు.జిల్లాలోని మున్సిపాలిటీలలో తాగునీటి ఎద్దడి లేకుండా వేసవిలో నీరందేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం, విశ్వకర్మ పథకం ద్వారా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కొలతలు తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

తిమోతికి ఘన సన్మానం



ఉట్కూర్ : మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన ఈటీవీ. ఆరు గంటలకు ప్రత్యేక ప్రసారంలో సీరియల్లో. శతమానం భవతి సీరియల్, రంగులరాట్నం తదితర సీరియల్‌లో నటించిన తిమోతిని ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొట్కుర్ మోహన్ రెడ్డి. మల్లెపల్లి అశోక్, సంందాపురం రవికుమార్, కమ్మరి బాలప్ప, మైనార్టీ మండల అధ్యక్షుడు జలల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఉట్కూర్ : మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ ధర్మ సమాజ్ పార్టీ ఊట్కూరు మండల నాయకుడిగా పనిచేస్తూ గత పది రోజులుగా అనారోగ్యంగా బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న (మాదిగ జాగృతి సంఘం) ఉట్కూరు మండల నాయకులు వేణు ధ్వర్యంలో ఆయన అంత్యక్రియలో పాల్గొని బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా మాదిగ జాగృతి సంఘం తోడుగా ఉంటుందని భరోసా నిస్తూ రూ.5000ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నాయకులు కో కన్వీనర్ ఈశ్వర్ జిల్లా మీడియా కన్వీనర్ కర్నే బాల్‌రాజ్ , ఉట్కూరు మండల అధ్యక్షులు గోపాల కృష్ణ, కృష్ణ, సంజీవ్, మక్తల్ మండల నాయకులు గువ్వల శివరాజ్. జి రాజు పీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కనీస వసతులు కల్పించాలి

- గ్రంథాలయ పాఠకులు



మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, మాగనూరు , కృష్ణ , ఉట్కూర్, అమరచింత , ఆత్మకూరు , నర్వ మండలాలలో ఉన్న గ్రంథాల యాల్లో కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని గ్రంథాలయానికి వచ్చే పాఠకులు పేర్కొంటున్నారు. ప్రతిరోజు గ్రంథాల యాలకు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ , ప్రైవేటుసంస్థల అధికారులు వస్తుంటారని, అలాంటి గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువ య్యారని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయానికి వచ్చేనిధులు గ్రంథాలయాన్ని నిర్వహించే ఉద్యో గులకు గత అరు మాసా లుగా జీతాలు రావడం లేదని అన్నారు. కనీసం నీటి వసతి లేదు రోజు వారీగా వచ్చే దినపత్రికలు సైతం గత పది రోజుల నుంచి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయాలపై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరిం చాలని రుద్ర సముద్రం రామలింగం, పాలమూరు పార్లమెంట్ స్వాతంత్ర అభ్యర్థి జీ. నారాయణ, ఆర్పీఐ జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి , కిష్టప్ప , తిప్పన్న, అబ్దుల్ రషీద్, మైలుద్దీన్ , నరసింహ , హీరోలాల్ , విద్యార్థులు కోరుతున్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

- అంగన్వాడీ టీచర్ సావిత్రీబాయి



ఉట్కూర్ : పౌష్టికాహారంతో ఆరోగ్యం అని అంగన్వాడీ టీచర్ సావిత్రీబాయి అన్నారు. గురువారం మండలంలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలు , కిశోర బాలికలకు, ప్రీ స్కూల్ పిల్లలకు, తల్లులకు పోషక ఆహారంపై అంగన్వాడీ టీచర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మంజుల, గర్భిణులు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మలగిద్ద గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జీవించి ఉన్నంతకాలం కుల వివక్ష పై పోరాటం చేస్తూ దేశాన్ని లౌకిక ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టినందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. అనేక భాషలు, ప్రాంతాలు, జాతులు , కులాలు, సంస్కృతి సాంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వీటికి ఎలాంటి భంగం కలగకుండా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, దొబ్బలి మల్లేష్, హనుమంతు, డీ. గోపాల్ , దొబ్బలి బుగ్గప్ప , సూతరి ఆశప్ప, నర్సిములు, పెద్దింటి ఆశప్ప, మీదిగిరి బాలచందర్ ,దామోదర్ గౌడ్ , నారాయణ, గొల్ల భీంషప్ప , లడ్డిరాజు , వెంకటప్ప , దొబ్బలి కాశప్ప , మదర్ సాబ్, డాస్ శీను , కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఫ్లాగ్ మార్చ్

- ఎస్ఐ షేక్ మహమ్మద్ నవీద్

క్రిష్ణా : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు, శాంతి యుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు కృష్ణ ఎస్ఐ షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గుడేబల్లూర్, ముడుమాల్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో రాబోయే లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు , ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని, ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పార్థీవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



ఉట్కూర్ : మండల కేంద్రానికి చెందిన శ్రావణ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మల్లేపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ మల్లికార్జున్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి , కొక్కు లింగం , ఎల్కోటి లక్ష్మికాంత్ రెడ్డి , మల్లెపల్లి అశోక్, అర్పుత్ , ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, ఓబులాపూర్ వెంకటేష్ గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఉండవల్లి : నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పనులు, స్తంభాలు సరిచేసే పనులు జరుగుతున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ చిన్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉండవల్లి మండలం 33 బై 11 కేవీ అల్లంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ నుంచి వెళ్లే 11కేవీ పుల్లూరు ఫీడర్ పరిధిలో ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేసే పనులు, మిడిల్ పోల్స్ ఎత్తే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వడ్డేపల్లి మండలం శాంతినగర్ టౌన్ ఫీడర్ లో లెవెన్ కేవీ లైన్ మరమ్మతుల పనులు, మండలం 11 కేవీ సాగాపూర్ ఫీడర్లోని చాగపూర్ గ్రామంలో విద్యుత్ లైన్ మరమ్మతులు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయా 11 కేవీ ఫీడర్ల పరిధిలోని ఉండే పుల్లూరు ,కలగొట్ల , మెన్నిపాడు , శాంతినగర్ టౌన్ , శాఖాపూర్ , బట్ల దిన్నె , వల్లూరు గ్రామాలకు మధ్యా హ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ వినియోదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఉపాధి కూలీలకు టెంట్ సౌకర్యం కల్పించాలి

- కాంగ్రెస్ గ్రామ కార్యకర్త చిలక మునెన్న



ధరూరు : ఉపాధి కూలీలకు టెంట్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ గ్రామ కార్యకర్త చిలక మునెన్న కోరారు. గురువారం మండలంలోని నీలహాల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సరైన నీటివసతి, కూర్చోవడానికి టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత పెరగడంతో ఉపాధి కూలీలు అనారోగ్య పాలవుతున్నారని, ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలీలకు ఉపాధి పనుల ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక అభ్యాసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రూమ్‌కు వెళ్లి అయన పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా తగుజాగ్రతలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి విద్యార్థిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలో మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, గురువారం 7181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 31 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎం ఈ ఓ శ్రీనివాసులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కరువు

- అసౌకర్యాల మధ్య అల్లంపూర్ మార్కెట్ యార్డ్
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బందుల్లో రైతులు



ఉండవల్లి : అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కనీస వసతులు కరువయ్యాయి. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నోచుకోకపోవడంతో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఆరు నెలల నుంచి మార్కెట్ యార్డ్‌లో నీటి సమస్య పట్టిపీడిస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో రైతులు , హమాలీలు నీటి కోసం గోస తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నాలుగు చెక్‌పోస్టులు ఉన్న అల్లంపూర్ వైపు తుంగభద్ర నది బ్రిడ్జిపై అక్కడ చెక్ పోస్ట్ లేకపోవడంతో రాత్రి వేళల్లో మొక్కజొన్న, పత్తి , ఎండుమిర్చి లారీలు , ఆహార ధాన్యాలు తరలిస్తున్న సందర్భాలు లేకపోలేదు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మార్కెట్ ఆదాయం కోల్పోతుంది. ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శలు లేకపోలేదు. అందుబాటులో లేని సెక్రెటరీ. అల్లంపూర్ చౌరస్తా లోనే వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న మార్కెట్ సెక్రెటరీ పెబ్బేరు నుంచి ఇష్టం వచ్చినట్లు వచ్చి, వెళ్లిపోవడంతో పలు సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మార్కెట్ యార్డులో నెలకొన్న సమస్యలపై పట్టించు కోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం కారణంగా ఆదాయం రాకపోవడంతో మార్కెట్ యార్డు వెనుకబాటుకు కారణమవుతోందని చెప్పవచ్చు. అల్లంపూర్ చౌరసాలోని మార్కెట్ యార్డ్‌లో సిబ్బంది కొరత వేధి స్తోంది. ఇక్కడ సెక్యూరిటీ గార్డులు తప్పా సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో వాహనాలు రాత్రి వేళలో జీరో అవర్లో వెళుతున్న ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన సెక్యూరిటీ గార్డ్ ఏమి చేయలేని దుస్థితి ఏర్పడింది. రాత్రి వేళలో ప్రమాదాలు సంభవిస్తే సెక్యూరిటీ గార్డ్‌కు రక్షణ కరువైంది. అక్రమంగా బిల్లులు, మార్కెట్ యార్డ్‌లో నేటికీ సీసీ బెడ్డు లేక మట్టిలోనే మార్కెట్ నడుస్తోంది. ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి కందులు, శనగలు, మొక్కజొన్న తదితర పంటలు కొనుగోలు చేస్తున్నారు. వసతులు లేకపోవడంతో ఇబ్బందుల మధ్యనే అధికారులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసినట్లు చూయించి బిల్లులు డ్రా చేసుకొని సొమ్ము స్వాహా చేసినట్లు తెలుస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తోడ్పడాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్ యార్డ్‌లో వే బ్రిడ్జి కోసం నిధులు ఖర్చు చేసిన నేటికీ వినియోగంలోకి రాలేదు. ఇలా అనేక పనులు చేసినట్లు రికార్డులు చూపించి నిధుల స్వాహా చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్ యార్డు అభివృద్ధిపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని రైతులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మార్కెట్ యార్డ్ చెక్‌పోస్టులలో అధికారులను, తగిన సిబ్బందిని నియమించి మార్కెట్‌కు రావలసిన ఆదాయాన్ని రాబట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆలయాల్లో హుండీ లెక్కింపు

- రూ.45 లక్షల 18వేల ఆదాయం



అలంపూర్ : ఐదవ శక్తిపీఠం జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. జోగులాంబ అమ్మవారి ఆలయ హుండీ ద్వారా రూ. 38 లక్షల 75 వేల 701లు ఆదాయం వచ్చిందని, బాల బ్రహ్మేశ్వర స్వామివారి ఆలయ హుండీ ద్వారా రూ. 5 లక్షల 81 వేల 150 ఆదాయం సమకూరినట్లు, ఆలయంలోని అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 62వేల 123 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. మొత్తం రూ.45,18,974ల ఆదాయం ఆలయానికి సమకూరింద తెలిపారు. విదేశీ కరెన్సీతో పాటు 47 గ్రాముల, 330 మిల్లి గ్రాముల మిశ్రమ బంగారం, 397 గ్రాముల 78 మిల్లి గ్రాముల మిశ్రమ వెండి కానుకల రూపంలో ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఆలయ ప్రధానార్చకులు ఆనంద్ శర్మ, సభ్యులు వెంకటేష్, నీలప్ప, ఏపీజీవీబీ మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహన్ తో కలిసి మండలాల వారిగా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైన నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందించాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. మరమ్మత్తు పనులన్నీ మూడు రోజులలో పూర్తి చేయాలని, అందుకు అవసరమైన గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వరరావు, జిల్లా పరిషత్ సి ఈ ఓ కాంతమ్మ, ఇన్చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.



మద్యం పట్టివేత

ఉట్కూర్ : టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన 71 లీటర్ల మద్యం పట్టుకున్న సంఘటన ఉట్కూరు మండలంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యాద్గిరి బార్డర్‌లో ఉన్న సంకలాపూర్ గ్రామ శివారులో జగదీష్ అనే వ్యక్తికి చెందిన ఒక డబ్బాలో 71 లిటర్స్ , రూ.28,380/- రూపాయల విలువ గల మద్యం నిల్వ ఉంచడంతో పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి మద్యం పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన జగదీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్టు షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మిన, సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



గట్టు : కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ చైర్మర్ బీ.ఎస్.కేశవ్‌ను ఆరగిద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఎస్ కేశవ్ 16 మంది కౌన్సిలర్స్‌తో కాంగ్రెస్‌లో చేరినందుకు గద్వాల నియోజ కవర్గంలో 90శాతం రాజకీయ రూపు రేఖలే మారాయని తెలిపారు. గద్వాల నియోజ కవర్గంలో బహుజనులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు మరింత బలం చేకూరిందని తెలిపారు.

అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తాం

- యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ. రమేష్



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ (హరిజనవాడ)లో ఉపాధ్యాయులు అప్పారి వెంకటస్వామి వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ. రమేష్ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి త్యాగాలు పునాదులపైనే ఏ ఉద్యమమైన నిర్మించబడుతుందని, 18 సంవత్సరాల తన సర్వీసును త్యాగం చేసి జీవితమంతా ఉద్యమానికి అంకితం చేశారని, సమయపాలనలో, ఆర్థిక క్రమశిక్షణ, మిలిటెంట్ పోరాటంలో వారు నేటి తరానికి ఆదర్శప్రాయులని అన్నారు. ఉపాధ్యాయులకు సెలవులు సాధించడంలోనూ, ఏఏఎస్ సాధించడంలోనూ, ప్రతి ఫలితంలోనూ అప్పారి కృషి కనిపిస్తున్నదని, 2002 డీఎస్సీ వారికి ఓపీఎస్ సాధించడంలోనూ వారి కృషి కనిపిస్తున్నదన్నారు. నేటి తరం ఉపాధ్యాయులకు పోరాటాల కృషి తెలియక పోవడం వల్ల నేడు జరుగుతున్న పోరాటాలలో జనసంఖ్య తక్కువగా కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఈపి 20-20 లాంటి చట్టాలు మన విద్యా రంగానికి ప్రమాదకరం.. మనం చేసే పోరాటాల శక్తి పెరగాలని, పీఎఫ్ఆర్డిఏ చట్టం రద్దు కావాలని, ఎన్ఈపీ 20-20 చట్టాన్ని రద్దు చేయించుకోవాలని, విద్యారంగానికి నిధులు పెంచుకునేలా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. డీఏ మంజూరులో జాప్యం , పీఆర్సీ మంజూరులో ఆలస్యం చేయడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని అన్నారు. ఈ వేసవి సెలవులు ముగిసేలోపే ఉపాధ్యాయుల ప్రమోషన్లు , బదిలీలు పూర్తి చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీ. మద్దిలేటి, అలంపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాముడు, జీ. బయన్న, సీనియర్ నాయకులు వీ. నాగరాజు, సుజ్ఞానం, మాబు సాబ్, జి నాగరాజు, వెంకటేశ్వర్లు, దేవదాసు, వీరేశప్ప, రాజ్కుమార్, మధుసూదన్, కృష్ణ, సరోజ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం : ఎస్ఐ



ధరూర్ : వరికోత మిషన్ లను తగలబెట్టిన నిందితులను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్ఐ విజయకుమార్ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి రెండు వరికోత మిషన్‌లను తగలబెట్టిన ఘటన మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన వీరేష్,దేవన్న లకు చెందిన రెండు వరికోత మిషన్‌లను అదే గ్రామానికి చెందిన సంగరి నర్సింహులు, కావలి శ్యాం వీరిద్దరూ కలిసి తగులబెట్టారని బాధితులు తెలిపారు. వీరేష్ దేవన్నల ఎదుగుదలను ఓర్వలేక ఇదే నెట్టెంపాడు గ్రామానికి చెందిన కుర్వ ఒంటె నర్సింహులు కు, ఉలిగప్ప లకు లేనిపోని మాటలు చెప్పి వీరేష్ ,దేవన్న ఇంటి స్థలంలో ఆగివున్న రెండు వరికోత మిషన్‌లను ఎవరూ లేని బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో తగులబెట్టారని, గమనించిన యజమానులు వీరేష్, దేవన్నలు వారి మిత్రుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సంఘటనను గమనించలేకపోయివుంటే కనుక భారీ ఎత్తున నష్టం వాటిల్లేదని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. దాదాపు రూ.60 వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ సంఘటనపై వీరేష్,దేవన్న లు కలిసి ధరూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై విజయ్ కుమార్ వరికోత మిషన్ లను తగలబెట్టిన నిందితులను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఫిర్యాదుదారులు తెలిపారు.

గ్లోబల్ స్పిరిచ్వాలిటీ .. మహోత్సవంలో విద్యార్థులు

గట్టు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 50 విద్యార్థులు అధ్యాపక బృందం కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గ్లోబల్ స్పిరిచ్వాలిటీ మహోత్సవంలో విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి 17 వరకు ప్రపంచ అతిపెద్ద ధాన్య కేంద్రం కన్హా శాంతి వనంలో 15వ తేదీన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హాజరై ప్రసంగించారు. విద్యార్థుల రాష్ట్రపతి ప్రసంగాన్ని విని అమూల్యమైన విషయాలు అర్థం చేసుకున్నారని, ధ్యాన కేంద్రంలో ఆధ్యాత్మిక సంస్థలో గురువులు ఆధ్యాత్మిక బోధన, రాష్ట్రపతి ప్రసంగం వినే అవకాశం కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా రాకేష్ జన్మదిన వేడుకలు



పెద్ద కొత్తపల్లి : మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన జూపల్లి యువసేన ముఖ్య నాయకుడు రాకేష్ (చిత్ర నాథ్) జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మండల నాయకుడు మాజీ ఎంపీటీసీ దండు నరసింహుల ఆధ్వర్యంలో గురువారం రాకేష్ (చిత్రనాథ్) జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ రాకేష్‌కు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, చంద్రయ్య యాదవ్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు ఘన సన్మానం



మదనాపురం : మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు చిన్నచింత కుంట మండలంలోని ఆమె స్వగృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వేమన్న, మండల సీనియర్ నాయకులు సత్యశీల రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : ఎస్సీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వనపర్తి నాగర్ కర్నూల్ గద్వాల్ జిల్లాలకు చెందిన ఎస్సీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో రెండు నెలలపాటు టీఆర్టి, డీఎస్సీ పై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ నుషిత గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. టీటీసీ, బీఈడీ టెట్ లలో లో ఉత్తీర్ణులై డీఎస్సీ 2024 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హులని పేర్కొన్నారు. వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించి ఉండరాదని, ఉద్యోగం తదితర కోర్సులు అభ్యసిస్తున్న వారు గతంలో ఉచిత శిక్షణను పొందిన వారు అనర్హులని ఆమెఈ సందర్భంగా తెలిపారు అభ్యర్థులు ఈ నెల 26 లోగా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని , అర్హత గల అభ్యర్థులు నిర్దీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. http//tsstudycitcle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.